


TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 275 | హైదరాబాద్ | శుక్రవారం | 13-03-2026 | పేజీలు: 08





## నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే
# హాలీవుడ్ వచ్చినట్లే

**ముంబై తర్వాత దేశంలోనే అతి పెద్ద స్టూడియో**

**మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించిన సీఎం**

**నెట్‌ఫ్లిక్స్‌తో నా కల నిజం కాబోతోంది సీఎం**

**హాలీవుడ్ స్థాయి వినోదమే తమ లక్ష్యమని వెల్లడి**

**కార్యక్రమానికి హాజరైన సినీ ప్రముఖులు**

### ఫ్యూచర్ సిటీలో మెగా స్టూడియోకు సర్కార్ సిద్ధం

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**


భాగ్యనగరం మరో అంతర్జాతీయ మైలురాయిని అధిగమించింది. ప్రపంచ వినోద రంగ దిగ్గజం 'నెట్‌ఫ్లిక్స్' తన సరికొత్త ఐలైన్ స్టూడియోను హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభించింది. ముంబై తర్వాత దేశంలోనే రెండో అతిపెద్ద స్టూడియోగా అవతరించిన ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్‌ను కేవలం టాలీవుడ్‌కే కాకుండా హాలీవుడ్ స్థాయి వినోదానికి వేదికగా మార్చడమే తమ లక్ష్యమని ప్రకటించారు.

**ఫ్యూచర్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ సామ్రాజ్యం.. సీఎం బంపర్ ఆఫర్!**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో నెట్‌ఫ్లిక్స్ తన కార్యకలాపాలను మరింత విస్తరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..మిగతా 3లో

# ఇది ప్రారంభం మాత్రమే...
## గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

**దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక**



**గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన**

**ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ**

**ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన**

**ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు.

పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి ..మిగతా 2లో

# కవితకు
## సీబీఐ సమన్లు

**హైదరాబాద్ నివాసానికి అధికారుల రాక**

**ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం**

**మార్చి 16న విచారణకు రావాలని ఆదేశాలు**

**హైకోర్టులో సీబీఐ అప్పీలుతో కీలక మలుపు**




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ఢిల్లీ మద్యం పాలసీ కేసు వ్యవహారం మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సమన్లు జారీ చేయడంతో హైదరాబాద్‌లోని ఆమె నివాసం వద్ద రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికారులు ..మిగతా 2లో

# ముంబై చేరిన భారత చమురు నౌక



**యుద్ధం ఉద్రిక్తతల నడుమ కీలక పరిణామం**

**హర్మూజ్ జలసంధిని దాటిన భారత నౌక**

**భారత కెప్టెన్ సాహసంతో సురక్షితంగా గమ్యం**

**యుద్ధ ప్రభావంతో నిలిచిన రవాణా**

**దౌత్య చర్చలకు దక్కిన ఫలితం**

**పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మరిన్ని నౌకలు**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ చమురు రవాణాకు అత్యంత ..మిగతా 2లో

# ఎల్పీజీ బుకింగ్‌పై కఠిన నిబంధనలు

**గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధి**

**నగర ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన కొనసాగింపు**


**కేంద్రం నిర్ణయంతో ఆందోళనలో జనం**

**దేశ వ్యాప్తంగా గ్యాస్ సరఫరాపై ఒత్తిడి**

**అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో చర్యలు**

**పెద్ద కుటుంబాలకు ఇబ్బందిగా ప్రభుత్వ నిర్ణయం**

03



# ఫిరాయింపుల కేసుకు తెర

**స్పీకర్ నిర్ణయమే తుది తీర్పు**

**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

**త్వరలో తీర్పు కాపీలు అందజేత**

**10 మంది ఎమ్మెల్యేలకు ఊరట**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో ఎమ్మెల్యేలు పార్టీ మారిన ఫిరాయింపుల కేసు మీద సుప్రీంకోర్టు విచారణ ముగిసింది. బీఆర్ఎస్ పార్టీ సమర్పించిన పిటిషన్లను సుప్రీంకోర్టు పరిశీలించినట్లు ధర్మాసనం ప్రకటించింది. సుప్రీంకోర్టులో స్పీకర్ తరఫున వాదించిన న్యాయవాది అభిషేక్ సింఘ్వీ స్పీకర్ ఇప్పటికే తీర్పు ఇచ్చినట్లు ..మిగతా 2లో



## సమస్యల పరిష్కారానికే
# ప్రగతి ప్రణాళిక

**ప్రజాప్రతినిధులు బాధ్యతగా పని చేయాలి**

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచనలు**

**99 రోజుల ప్రజా పాలనలో భాగస్వామ్యం**

**వికారాబాద్ పట్టణంలో శిక్షణా సమావేశం**

**సర్పంచులకు స్పీకర్ కీలక సూచనలు**

**పథకాలు అందేలా చూడాలని ఆదేశాలు**

**అధికారులతో సమన్వయం చేసుకోవాలన్న స్పీకర్**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.వికారాబాద్ పట్టణంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో 99 రోజుల ప్రజాపాలన ..మిగతా 3లో

## 'కర్మ రిటన్స్' అని కవిత చేసిన ట్వీట్
# మర్చిపోయావా?.. కేటీఆర్

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమిపై కవిత చేసిన ట్వీట్‌ను గుర్తుచేసిన కాంగ్రెస్ ఎంపీ**

## స్పీకర్ దళితుడు కాబట్టే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది


**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించడం సరికాదని అన్నారు. ఒకసారి ఫామ్‌హౌజ్‌కు వెళ్లి కేసీఆర్‌ను ..మిగతా 2లో



# ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

మొదటిపేజీ తరువాయి



లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు.

ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.

తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

# కవితకు సీబీఐ సమన్లు

మొదటిపేజీ తరువాయి

నేరుగా ఆమె నివాసానికి వెళ్లి నోటీసులు అందజేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీసింది. ఈ కేసులో ఇటీవల ఆమెకు కోర్టు నుంచి ఊరట లభించినప్పటికీ, దర్యాప్తు సంస్థ చేసిన అప్పీల్‌తో పరిస్థితి మళ్లీ కొత్త మలుపు తిరిగినట్లు కనిపిస్తోంది.

**నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారులు**

సీబీఐ అధికారులు హైదరాబాద్‌లోని కవిత నివాసానికి చేరుకుని సమన్లు అందజేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు విచారణలో భాగంగా ఆమె హాజరు కావాలని కోరుతూ ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అధికారులు నోటీసులు ఇవ్వడంతో ఆమె నివాసం వద్ద మీడియా, రాజకీయ కార్యకర్తల సందడి కనిపించింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు కారణమైంది.

**కోర్టు తీర్పు తర్వాత కొత్త పరిణామం**

ఈ కేసులో కొంతకాలం క్రితం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు కవితకు ఊరటనిచ్చింది. ఆమెపై సీబీఐ మోపిన ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ కోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.దాంతో ఈ కేసులో ఆమెకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఆ తీర్పు తర్వాత ఈ వ్యవహారం కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ దర్యాప్తు సంస్థ చర్యలతో కొత్త మలుపు తిరిగింది.

**హైకోర్టును ఆశ్రయించిన సీబీఐ**

రౌజ్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ అంగీకరించలేదు. కేసును ప్రాథమిక దశలోనే కొట్టివేయడం సరైనది కాదని భావించిన దర్యాప్తు సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.కోర్టు ఇచ్చిన ఉపశమనంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అప్పీల్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు సూచనల మేరకు తదుపరి విచారణ కోసం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

**విచారణకు హాజరు కావాలని సూచన**

సీబీఐ జారీ చేసిన నోటీసుల్లో కవితను విచారణకు హాజరు కావాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 16న ఢిల్లీ హైకోర్టులో జరిగే విచారణకు హాజరు కావాలని సూచించారు .ఈ సమన్లతో కేసు మళ్లీ చర్చలోకి రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.

**ఇతర నిందితులకు కూడా నోటీసులు**

ఈ కేసులో కేవలం కవితకే కాకుండా మరికొంత మందికి కూడా సమన్లు జారీ అయ్యాయి. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురికి కూడా సీబీఐ అధికారులు నోటీసులు అందజేశారు.మాగుంట శ్రీనివాస రెడ్డి, ఆడిటర్ బుచ్చిబాబు, రామచంద్ర పిళ్లే, అభిషేక్ బోయిన్‌పల్లి తదితరులకు కూడా సమన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీరంతా కూడా కోర్టు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

**మళ్లీ చర్చనీయాంశమైన కేసు**

ఢిల్లీ మద్యం పాలసీ కేసు గతంలో దేశవ్యాప్తంగా చర్చకు కారణమైంది. పలు రాజకీయ నాయకుల పేర్లు ఈ కేసులో వినిపించడంతో రాజకీయంగా కూడా పెద్ద చర్చ జరిగింది.అయితే కోర్టు తీర్పు తర్వాత ఈ కేసు కొంతకాలం ప్రశాంతంగా కనిపించింది. ఇప్పుడు మళ్లీ సీబీఐ చర్యలతో కేసు మరోసారి వార్తల్లో నిలిచింది.

**తెలంగాణ రాజకీయాల్లో చర్చ**

కవితకు సమన్లు జారీ కావడం తెలంగాణ రాజకీయాల్లో కూడా చర్చకు దారితీసింది. రాజకీయ పార్టీలు ఈ పరిణామాలను గమనిస్తున్నాయి.ఈ కేసు ముందుకు ఎలా సాగుతుందన్నదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.

**హైకోర్టు విచారణ కీలకం**

ఢిల్లీ హైకోర్టులో జరిగే విచారణ ఇప్పుడు కీలకంగా మారింది. సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదానిపై అందరి దృష్టి ఉంది.కోర్టు తీర్పు ఆధారంగా కేసు దిశ మారే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**మళ్లీ విచారణ జరిగే అవకాశమా?**

హైకోర్టు సీబీఐ వాదనలను సమర్థిస్తే కేసు మళ్లీ విచారణ దశలోకి వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. అదే సమయంలో కోర్టు రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును సమర్థిస్తే కవితకు మరోసారి ఊరట లభించే అవకాశం ఉంటుంది.

**రాజకీయ ప్రభావం**

ఈ కేసు రాజకీయంగా కూడా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలో ఈ వ్యవహారం రాజకీయ చర్చలకు దారితీసే అవకాశముంది.

**తదుపరి పరిణామాలపై ఆసక్తి**

ప్రస్తుతం అందరి దృష్టి ఢిల్లీ హైకోర్టులో జరిగే విచారణపై నిలిచింది. కోర్టు నిర్ణయం ఆధారంగా కేసు ఎలా ముందుకు సాగుతుందో తేలనుంది.మొత్తానికి ఢిల్లీ మద్యం పాలసీ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారడంతో రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం మరిన్ని పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.




# ముంబై చేరిన భారత చమురు నౌక

మొదటిపేజీ తరువాయి



కీలకమైన హార్మూజ్ జలసంధి తీవ్రంగా ప్రభావితమైంది. ఈ మార్గం ద్వారా జరిగే చమురు మరియు సహజ వాయువు రవాణా అంతరాయం కలగడంతో అనేక దేశాల్లో ఇంధన సరఫరాపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లోనే ఒక చమురు ట్యాంకర్ హార్మూజ్ జలసంధిని దాటి సురక్షితంగా భారత్‌కు చేరుకోవడం విశేషంగా మారింది.లైబీరియా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ ముంబై పోర్టుకు చేరుకుంది. ఈ నౌకను భారతీయ కెప్టెన్ నడిపించడం మరో విశేషం. యుద్ధ పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రమాదకర మార్గాన్ని దాటి భారత్‌కు చేరిన తొలి నౌకగా ఇది గుర్తింపు పొందింది.

**యుద్ధ ప్రభావంతో నిలిచిన రవాణా**

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత మధ్యప్రాచ్య ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ వ్యూహాత్మకంగా కీలకమైన హార్మూజ్ జలసంధిని తమ నియంత్రణలోకి తీసుకుంది. ఈ మార్గం ద్వారా వెళ్లే అనేక వాణిజ్య నౌకలకు ఇరాన్ పరిమితులు విధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా గొలుసు దెబ్బతింది. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.హార్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలక మార్గం. ప్రపంచవ్యాప్తంగా వినియోగించే ముడి చమురులో సుమారు ఐదవ వంతు ఈ మార్గం ద్వారానే రవాణా అవుతుంది. అందువల్ల ఈ మార్గం మూసివేయడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతోంది.

**సౌదీ నుంచి ముడి చమురు లోడ్**

ముంబై చేరుకున్న ఈ ట్యాంకర్ పేరు "షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్". ఈ నౌక సౌదీ అరేబియాలోని రాస్ తనురా ఓడరేవు వద్ద ముడి చమురును లోడ్ చేసుకుంది. మార్చి 1న అక్కడి నుంచి ప్రయాణానికి సిద్ధమైంది. సుమారు లక్షా ముప్పై ఐదు వేల మెట్రిక్ టన్నుల ముడి చమురును ఈ ట్యాంకర్ మోసుకొచ్చింది. ప్రపంచంలోని ప్రముఖ సముద్ర మార్గాల్లో ఒకటైన హార్మూజ్ జలసంధిని దాటాల్సి రావడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

**జలసంధి దాటిన కీలక ఘట్టం**

మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం ఈ ట్యాంకర్ చివరిసారిగా మార్చి 8న హార్మూజ్ జలసంధి ప్రాంతంలో కనిపించింది. ఆ తర్వాత కొంతసేపు దాని సిగ్నల్స్ కనిపించకుండా పోయాయి. నౌకలోని సిబ్బంది భద్రతా కారణాల వల్ల ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ మరియు ట్రాన్స్‌పాండర్‌లను తాత్కాలికంగా ఆఫ్ చేసినట్లు సమాచారం. ఈ విధానాన్ని సముద్ర రవాణాలో "గోయింగ్ డార్క్" అని అంటారు. ప్రమాదకర పరిస్థితుల్లో ప్రత్యర్థులకు నౌక స్థానాన్ని తెలియకుండా ఉండేందుకు కొన్నిసార్లు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.జలసంధిని విజయవంతంగా దాటిన తర్వాత నౌక మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్‌లో కనిపించింది. అనంతరం భారత తీరానికి ప్రయాణం కొనసాగించింది.

**ముంబై పోర్టుకు చేరిన నౌక**

సంక్షోభ పరిస్థితుల్లో ప్రయాణం సాగించిన ఈ చమురు ట్యాంకర్ చివరకు ముంబై నౌకాశ్రయానికి చేరుకుంది. బుధవారం మధ్యాహ్నం సమయంలో అది పోర్టుకు చేరినట్లు అధికారులు తెలిపారు.యుద్ధ పరిస్థితుల మధ్య హార్మూజ్ జలసంధిని దాటి భారత్‌కు చేరిన తొలి నౌకగా ఇది గుర్తింపు పొందింది. దీంతో దేశంలో చమురు సరఫరాపై ఉన్న ఆందోళనలు కొంతవరకు తగ్గినట్లు భావిస్తున్నారు.

**భారత కెప్టెన్ సాహసం**

ఈ నౌకను నడిపిన కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ జలసంధిని దాటించి నౌకను సురక్షితంగా గమ్యస్థానానికి తీసుకువచ్చినందుకు ఆయనకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.నౌకలో మొత్తం 29 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో భారతీయులు, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్‌కు చెందిన నావికులు కూడా ఉన్నారు.

**నౌక నిర్వహణ**

ఈ ట్యాంకర్ కార్యకలాపాలను గ్రీస్‌కు చెందిన డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్వహిస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైన ముడి చమురు రవాణాలో ఈ సంస్థకు అనుభవం ఉంది.

**దౌత్య చర్చల ఫలితం**

హార్మూజ్ జలసంధిలో చిక్కుకున్న భారత నౌకల సమస్యపై భారత్ మరియు ఇరాన్ మధ్య దౌత్య చర్చలు జరిగాయి. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.ఈ చర్చల అనంతరం భారత జెండాతో ప్రయాణించే నౌకలు జలసంధి గుండా వెళ్లేందుకు ఇరాన్ అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అక్కడ ఉన్న కొన్ని నౌకలకు మార్గం సుగమమైంది.

**పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత నౌకలు**

షిప్పింగ్ మంత్రిత్వశాఖ సమాచారం ప్రకారం ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత జెండాతో ప్రయాణించే 28 నౌకలు ఉన్నాయి. వాటిలో 24 నౌకలు హార్మూజ్ జలసంధికి పశ్చిమ భాగంలో ఉండగా, నాలుగు నౌకలు తూర్పు వైపు ఉన్నాయి. ఈ నౌకల్లో వందలాది భారతీయ నావికులు పనిచేస్తున్నారు.అక్కడి పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**ప్రపంచానికి కీలక మార్గం**

హార్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు అత్యంత ముఖ్యమైన మార్గం. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఇరాక్, కతార్ వంటి దేశాల నుంచి ముడి చమురు ఈ మార్గం ద్వారానే ప్రపంచ మార్కెట్లకు చేరుతుంది.ఈ మార్గం మూసివేయడం వల్ల ప్రపంచ మార్కెట్లో చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉంది.

**భారతానికి ఉన్న ప్రాధాన్యం**

భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశం. దేశానికి అవసరమైన ముడి చమురులో పెద్ద భాగం దిగుమతుల ద్వారానే వస్తుంది.అందులో గల్ఫ్ దేశాల వాటా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల హార్మూజ్ జలసంధిలో ఏర్పడే అంతరాయం భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

**ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ**

ఈ పరిస్థితుల్లో భారత్ ప్రత్యామ్నాయ చమురు సరఫరా మార్గాలను కూడా పరిశీలిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.

**నౌకలపై దాడులు**

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హార్మూజ్ జలసంధి పరిసర ప్రాంతాల్లో కొన్ని నౌకలపై దాడులు జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 16 నౌకలు దాడులకు గురైనట్లు తెలుస్తోంది.కాండ్లా పోర్ట్‌కు వస్తున్న ఒక థాయ్ నౌకపై కూడా దాడి జరిగినట్లు సమాచారం. ఈ ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది.

**భద్రతపై కేంద్రీకృత దృష్టి**

భారత నౌకలు మరియు నావికుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విదేశాంగ, రక్షణ, షిప్పింగ్ శాఖలు కలిసి పరిస్థితులను పరిశీలిస్తున్నాయి.అవసరమైతే భారత నౌకలకు రక్షణ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**ఆశ కలిగించిన సంఘటన**

యుద్ధ ఉద్రిక్తతల మధ్య హార్మూజ్ జలసంధిని దాటి ఒక చమురు నౌక సురక్షితంగా భారత్‌కు చేరుకోవడం కీలక పరిణామంగా భావిస్తున్నారు.ఇది భవిష్యత్‌లో చమురు రవాణాకు కొంత ఆశ కలిగించే పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో మధ్యప్రాచ్య పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నందున ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఫిరాయింపుల కేసుకు తెర

మొదటిపేజీ తరువాయి

కోర్టుకు తెలియజేశారు. ఈ వాదనను సుప్రీంకోర్టు గౌరవించింది. అయితే, తీర్పు కాపీలు బీఆర్ఎస్ తరఫుకు ఇంకా అందలేదు అని పిటిషనర్ లాయర్ తెలిపారు.

**తీర్పు కాపీలు త్వరలో అందజేయాలని ఆదేశం**

సుప్రీంకోర్టు స్పీకర్‌ను ఆదేశించి, రెండు రోజులలోగా పిటిషనర్లకు తీర్పు కాపీలు అందజేయాలని చెప్పింది. అలాగే, పిటిషనర్ అడిగే ఇతర ఆధారాలు, వివరాలు నాలుగు రోజుల లోపు అందజేయాలని కూడా చెప్పింది. సుప్రీంకోర్టు, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ తీర్పు ప్రకటించాక మాత్రమే ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోవచ్చని అభిప్రాయపడింది.

**పార్టీ మారిన ఎమ్మెల్యేల వివరాలు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ సహా 10 మంది ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నేతలు 10 వ షెడ్యూల్ ప్రకారం ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ వద్ద పిటిషన్ ఇచ్చారు. కానీ స్పీకర్ తీర్పు ఆలస్యంగా వస్తోందని బీఆర్ఎస్ పిటిషన్లలో పేర్కొన్నారు.

**హైకోర్టు చెల్లింపు, సింగిల్ బెంచ్ ఆదేశాలు**

బీఆర్ఎస్ పిటిషన్లను మొదట తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ పరిశీలించింది. అసెంబ్లీ సెక్రటరీకు నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే సెక్రటరీ డివిజన్ బెంచ్‌లో సవాలు చేసారు. కోర్టు స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం వల్ల జోక్యం చేసుకోవడం సరిగా లేదని పేర్కొంది. ఈ సింగిల్ బెంచ్ ఇచ్చిన నాలుగు వారాల గడువును రద్దు చేసింది. డివిజన్ బెంచ్ తీర్పును బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో సవాలు చేసింది.

**స్పీకర్ తీర్పు, సుప్రీంకోర్టు ఏకీభవనం**

సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం, మూడు నెలల లోపు ఫిరాయింపుల పిటిషన్లపై తీర్మానం చెప్పాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇచ్చింది. మార్చి 11న, కోర్టు గడువు ముగియడానికి ఒక రోజు మునుపు, స్పీకర్ గడ్డ ప్రసాద్ నిర్ణయం ప్రకటించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చెల్లుబాటు అయ్యే ఆధారాలు లేవని పేర్కొన్నారు. అందువల్ల వారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా పరిగణించి తీర్పు ఇచ్చారు.ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణలో స్పీకర్ ఇప్పటికే తీర్పు ఇచ్చారని అభిషేక్ సింఘ్వీ తెలిపారు. సుప్రీంకోర్టు ఈ తీర్పును ఏకీభవించింది. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ పిటిషనర్లు, స్పీకర్ తీర్పు కాపీలు అందక ముందే కోర్టు ఏకీభవించడం చర్చనీయాంశం అయింది.

బీఆర్ఎస్‌కి చెందిన 10 మంది ఎమ్మెల్యేల ఫిరాయింపు పిటిషన్లపై స్పీకర్ తీర్పు సప్తాదిలో నిర్ణయమవుతుందని సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఇక ఈ కేసు సరిగా పార్లమెంట్ నియమాల ప్రకారం పరిష్కరించబడింది. అటువంటి చర్యల ద్వారా భవిష్యత్‌లో ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పష్టమైన మార్గదర్శకత ఏర్పడింది.ఈ కేసు తెలంగాణ రాజకీయాల్లో కొత్త ట్విస్టును సృష్టించినట్లుగా అంచనా వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాన్ని, స్పీకర్ తీర్పును సుప్రీంకోర్టు ఏకీభవించడం భవిష్యత్తులో రాజకీయ విధానాలపై ప్రభావం చూపనుంది.



# 'కర్మ రిటన్స్' అని కవిత చేసిన ట్వీట్ మర్చిపోయావా?.. కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

అడిగితే అసలు విషయం కేటీఆర్‌కు తెలుస్తుందని కౌంటర్ ఇచ్చారు. కొత్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఏకపాత్రాభినయం చేయాలని పార్టీ ఫిరాయింపులకు పాల్పడటం మొదలు పెట్టిందే కేసీఆర్ అని గుర్తుచేశారు. తెలంగాణలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలని చూశారని అన్నారు. పార్టీ ఫిరాయింపులు ఏ స్థాయిలో చేయవచ్చో కేసీఆర్ నిరూపించారని తెలిపారు. అవసరం అయితే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఎట్లా ఇవ్వవచ్చో కేసీఆర్ రుజువు చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు.

**అందుకే స్పీకర్‌ను టార్గెట్ చేశారు?**

స్పీకర్ దళితుడు కాబట్టే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తప్పుబడుతోంది. సైకిల్ గుర్తుపై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మంత్రి పదవి, హస్తం గుర్తుపై గెలిచిన సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్ నీతులు చెబుతుంటే.. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. రాహుల్ గాంధీని తిట్టాలన్న అజెండాతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రజలు నమ్మడం లేదు, ఓట్లు వేయడం లేదని కేటీఆర్ జిమ్‌కు వెళ్తున్నారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ పార్టీకి అక్కసు ఎందుకు' అని చామల కిరణ్ ప్రశ్నించారు.

**అమిత్ షా ఒక స్టేట్మెంట్ - బండి సంజయ్ ఒక స్టేట్మెంట్..**

స్పీకర్ నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. స్పీకర్ అధికారాలపై కోర్టులు జోక్యం చేసుకోలేవని నిన్ననే లోక్‌సభలో అమిత్ షా మాట్లాడారు. స్పీకర్ అధికారాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఒక స్టేట్ మెంట్ సహాయ మంత్రి బండి సంజయ్ మరో స్టేట్ మెంట్ ఇస్తున్నారు. స్పీకర్ గురించి బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే మాట్లాడుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని పార్లమెంట్ ఎన్నికల్లో తేలిపోయింది. కాంగ్రెస్ పాలనను తప్పుదోవ పట్టించడానికి కేటీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ఎందుకు బీజేపీ అడ్డుకోలేదు. కేటీఆర్ సొంత చెల్లి కర్మ రిటన్స్ అని ట్వీట్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఇంటర్నల్ ఒప్పందం తెలంగాణ ప్రజలకు తెలుసు. కేటీఆర్ మాట్లాడితే గురివింద గింజ సిగ్గు పడుతుంది. బండి సంజయ్ మీ బాస్ అమిత్ షా గోవా, మహారాష్ట్ర, కర్ణాటకలో ఎలాంటి ఫిరాయింపులు చేశారో గుర్తు లేదా..? అని చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే
# హాలీవుడ్ వచ్చినట్లే

మొదటిపేజీ తరువాయి

పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన ఎంత స్థలాన్నైనా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. కేవలం ఒక స్టూడియోగానే కాకుండా, నెట్‌ఫ్లిక్స్ తన కార్పొరేట్ కార్యాలయాన్ని కూడా ముంబై నుంచి హైదరాబాద్‌కు తరలించాలని (రిలొకేట్) ఆయన కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'ఫార్చ్యూన్ 500' కంపెనీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు.

**టెక్నోకలర్ నుంచి ఐలైన్ వరకు..**
**సాంకేతిక విప్లవం**

వినోద రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత ఎలా పరిణామం చెందిందో సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. "ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్ సినిమాలతో మొదలైన ప్రయాణం.. టెక్నోకలర్, ఈస్ట్‌మన్ కలర్, 70 ఎంఎం, డాల్బీ సౌండ్ వరకు ఎదిగింది. ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్ మరియు యానిమేషన్ ప్రపంచాన్ని ఏలుతున్నాయి" అని ఆయన అన్నారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో రాకతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ మరియు కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ ఒక గ్లోబల్ హబ్‌గా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై హాలీవుడ్ సినిమాలు కూడా హైదరాబాద్ మట్టి నుంచే ప్రాణం పోసుకోవాలని ఆయన తన మనసులో మాటను బయటపెట్టారు.

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

తెలంగాణను ఆర్థికంగా అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇందులో వినోదం మరియు సాంకేతిక రంగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వచ్చే ప్రతి పెట్టుబడికి, ప్రతి సంస్థకు ప్రభుత్వం నుంచి పూర్తి రక్షణ మరియు సహకారం ఉంటుందని ఆయన పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చారు. "నెట్‌ఫ్లిక్స్ ప్రపంచానికి వినోదాన్ని అందిస్తే, మేము ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని చూస్తున్నాం. మన ఇద్దరి లక్ష్యం ఒకటే" అంటూ ఆయన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులతో వ్యాఖ్యానించారు.

**సంస్కృతుల వారధి.. హైదరాబాద్ - నెట్‌ఫ్లిక్స్ బంధం**

నెట్‌ఫ్లిక్స్ మరియు హైదరాబాద్ నగరం మధ్య ఉన్న సారూప్యతలను సీఎం రేవంత్ రెడ్డి ఎంతో చాకచక్యంగా వివరించారు. నెట్‌ఫ్లిక్స్ ఎలాగైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న విభిన్న సంస్కృతులను తన ప్లాట్‌ఫామ్ ద్వారా ఒకే చోటుకు చేరుస్తుందో, హైదరాబాద్ కూడా అదే విధంగా అన్ని ప్రాంతాల ప్రజలను, సంస్కృతులను తనలో కలుపుకుంటుందని అన్నారు. ఫుడ్, ట్రావెల్, వారసత్వ కట్టడాల విషయంలో నెట్‌ఫ్లిక్స్ వీక్షకులు మరియు హైదరాబాద్ సందర్శకులు ఒకే విధమైన అనుభూతిని పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతిని, ప్రతిభను ప్రపంచవ్యాప్తం చేయడంలో ఈ ఐలైన్ ఫెసిలిటీ ఒక గేట్‌వేలా పనిచేస్తుందని సీఎం తెలిపారు.

**క్రీడారంగంపై నెట్‌ఫ్లిక్స్ చూపు..**
**తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీ**

నెట్‌ఫ్లిక్స్ కేవలం సినిమాలు, సిరీస్‌లకే పరిమితం కాకుండా, ఈ మధ్య కాలంలో క్రీడల (Sports) ప్రత్యక్ష ప్రసారాలపై కూడా దృష్టి సారించడాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో నెట్‌ఫ్లిక్స్ అతిపెద్ద స్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్దపీట వేస్తోందని, రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. క్రీడా రంగంలో కూడా నెట్‌ఫ్లిక్స్, తెలంగాణ ప్రభుత్వం కలిసి పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఆయన పిలుపునిచ్చారు.

**సినీ ప్రముఖుల సందడి..**
**భవిష్యత్తుపై బలమైన ముద్ర**

ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు టాలీవుడ్ ప్రముఖ నటుడు, నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మరియు నెట్‌ఫ్లిక్స్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఒకప్పుడు డీవీడీలను అద్దెకు ఇచ్చే చిన్న సంస్థగా మొదలై, నేడు ఓటీటీ ప్రపంచంలో రారాజుగా ఎదిగిన నెట్‌ఫ్లిక్స్ ప్రయాణం స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి కొనియాడారు. "మనమంతా కలిసి భవిష్యత్తుపై బలమైన ముద్ర వేద్దాం.. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయి వినోదాన్ని అందిద్దాం" అని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభం కేవలం ఒక భవనం ప్రారంభోత్సవం కాదు.. ఇది తెలంగాణ ఐటీ మరియు వినోద రంగాల చరిత్రలో ఒక నూతన అధ్యాయం. రాబోయే రోజుల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ జరిగితే, వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు హైదరాబాద్ పేరు అంతర్జాతీయ పటంలో మరింత ప్రకాశించనుంది.




# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

• ఎస్ ఐ యుగంధర్

వలిగొండ మార్చి 12(ప్రజాక్షేత్రం):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 95 వ వర్ధంతి గోడపత్రికను ఆవిష్కరించిన ఎస్.ఐ యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ బెట్టింగ్ ల కు దూరంగా ఉండాలి సందర్భంగా యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని,ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని, తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలన్నారు అదేవిధంగా మహనీయుల ఆలోచన విధానాన్ని ఆదర్శం తీసుకొని యువత సమాజానికి సేవా దృక్పథం వైపు నడుచుకోవాలని యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్,మారోజు నరసింహాచారి ,గుండెగాని నాగరాజ్,సలిగంజి కృష్ణ కుమార్, మెట్టు లక్ష్మణ్ నారాయణ,నరేష్ , మధు తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికే ప్రగతి ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

ప్రగతి ప్రణాళిక అమలుకు సంబంధించిన శిక్షణా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులను అభినందించారు.

**స్థానిక స్థాయి నుంచే రాజకీయ ప్రస్థానం**

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఉన్న ప్రముఖ నాయకుల్లో చాలామంది తమ రాజకీయ జీవితాన్ని స్థానిక సంస్థల నుంచే ప్రారంభించారని చెప్పారు. గ్రామ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు వంటి పదవుల ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ అనుభవాన్ని సంపాదించవచ్చని తెలిపారు.తాను కూడా రాజకీయ జీవితాన్ని స్థానిక సంస్థల నుంచే ప్రారంభించానని ఆయన గుర్తు చేశారు. ఎంపీటీసీగా ప్రారంభమైన తన ప్రయాణం తరువాత ఎంపీపీగా, ఆపై శాసనసభ్యుడిగా, మంత్రిగా ఎదిగిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సేవలందిస్తున్నానని తెలిపారు. కింది స్థాయి నుంచి ఎదిగిన ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలపై మరింత అవగాహన ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ప్రజలకు సేవ చేయడం బాధ్యత**

ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రతి ప్రజాప్రతినిధి ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పీకర్ సూచించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.ప్రస్తుతం ఎన్నికైన సర్పంచులు, చైర్మన్లు, కౌన్సిలర్లు చాలా మంది కొత్తవారే కావడంతో వారికి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను బాగా అర్థం చేసుకుని గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయగలరని చెప్పారు.

**అధికారులు – ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి**

ప్రభుత్వ యంత్రాంగంలో ప్రజాప్రతినిధులు, అధికారులు రెండు కళ్లలాంటివారని స్పీకర్ అన్నారు. అలాగే బండికి రెండు చక్రాల్లా ఇద్దరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ప్రభుత్వం రూపొందించిన పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందించేందుకు సమన్వయం అవసరమని తెలిపారు.

**రాష్ట్రంలో అభివృద్ధి – సంక్షేమం**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాకేంద్రిత పాలన కొనసాగుతోందని స్పీకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల స్థాయిలో అమలవుతున్నాయని చెప్పారు.ప్రస్తుతం పదవిలో ఉన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ద్వారా ఈ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ఈ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజల్లో మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు.

**సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని స్పీకర్ సూచించారు. ముఖ్యంగా మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని చెప్పారు.అలాగే సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, డ్వాక్రా మహిళలకు వడ్డీ రహిత రుణాలు వంటి పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

**ప్రజలకు స్పష్టంగా వివరించాలి**

ప్రజలు ప్రభుత్వంపై అనేక ప్రశ్నలు అడుగుతుంటారని స్పీకర్ అన్నారు. తులం బంగారం, మహిళలకు ఆర్థిక సహాయం, పెన్షన్ పెంపు వంటి అంశాలపై ప్రజలు ప్రశ్నిస్తారని చెప్పారు.ఈ విషయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంపై భారీ అప్పులు మిగిలాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటోందని ప్రజలకు వివరించాలని తెలిపారు.

**ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయని స్పీకర్ అన్నారు. నెలకు వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని చెప్పారు.ఆర్థిక పరిస్థితులు పూర్తిగా స్థిరపడిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

**ప్రజాప్రతినిధులుగా అవకాశం అరుదు**

ప్రజల మధ్య నుంచి వేల మందిలో ఒక్కరికి మాత్రమే ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యే అవకాశం వస్తుందని స్పీకర్ తెలిపారు. అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించవచ్చని చెప్పారు.

**ఎన్నికల తర్వాత రాజకీయాలు పక్కన పెట్టాలి**

ఎన్నికల సమయంలో రాజకీయ పోటీ సహజమేనని స్పీకర్ అన్నారు. అయితే ఎన్నికలు ముగిసిన తర్వాత అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల అభివృద్ధి కోసం రాజకీయ భేదాలు పక్కన పెట్టి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**జిల్లా అభివృద్ధిపై దృష్టి**

వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి మరియు స్పీకర్ వంటి కీలక పదవుల్లో నాయకత్వం ఉండటం జిల్లాకు గౌరవకరమైన విషయమని ఆయన అన్నారు. జిల్లాకు అవసరమైన నిధులు తెచ్చే బాధ్యత తమపై ఉందని తెలిపారు.అయితే ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం స్థానిక ప్రజాప్రతినిధుల బాధ్యత అని స్పష్టం చేశారు.

**కలెక్టర్ సూచనలు**

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కూడా మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల సహకారం చాలా అవసరమని ఆయన అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ సభల్లో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు.

**ఎమ్మెల్యే సూచనలు**

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం ఒక బాధ్యతతో కూడిన అవకాశమని అన్నారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప



విషయం అని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కోరారు.

**పారిశుధ్యంపై అవగాహన**

గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపడేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. శుభ్రమైన వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

**అధికారుల జవాబుదారీతనం అవసరం**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**సమావేశంలో పాల్గొన్న అధికారులు**

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా పరిషత్ సీఈవో సుధీర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజితతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు.

**ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి**

గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తేనే ప్రజలకు నిజమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తగిన చర్యలు తీసుకుంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సమావేశంలో అభిప్రాయపడారు.

# ఎల్పీజీ బుకింగ్‌పై కఠిన నిబంధనలు

- **గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధి**
- **నగర ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన కొనసాగింపు**
- **కేంద్రం నిర్ణయంతో ఆందోళనలో జనం**
- **దేశ వ్యాప్తంగా గ్యాస్ సరఫరాపై ఒత్తిడి**
- **అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో చర్యలు**
- **పెద్ద కుటుంబాలకు ఇబ్బందిగా ప్రభుత్వ నిర్ణయం**



దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై పెరుగుతున్న ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం బుకింగ్ నిబంధనలను కఠినతరం చేసే నిర్ణయం తీసుకుంది. గ్యాస్ సిలిండర్ల వినియోగాన్ని నియంత్రించడంతో పాటు అందరికీ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా రెండు గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌ల మధ్య ఉండే కనీస సమయాన్ని గ్రామీణ ప్రాంతాల్లో భారీగా పెంచుతూ కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు.ఇప్పటివరకు ఒక సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత మరొక సిలిండర్ బుక్ చేసుకునేందుకు కనీసం 21 రోజుల గడువు ఉండేది. తర్వాత ఈ గడువును కేంద్ర ప్రభుత్వం 25 రోజులకు పెంచింది. ఇప్పుడు తాజా నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడువును మరింత పెంచి 45 రోజులకు చేర్చుతున్నట్లు సమాచారం. అయితే పట్టణాలు, నగర ప్రాంతాల్లో మాత్రం ప్రస్తుతం అమలులో ఉన్న 25 రోజుల నిబంధనే కొనసాగనుంది.

**గ్రామీణ ప్రాంతాలపై ప్రభావం**

కొత్త నిర్ణయం అమల్లోకి వస్తే పల్లెటూర్లలో గ్యాస్ వినియోగించే కుటుంబాలపై దీని ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. ఒక సిలిండర్ తీసుకున్న తర్వాత రెండో సిలిండర్ కోసం కనీసం నెలన్నర రోజుల పాటు వేచి చూడాల్సి ఉంటుంది. ప్రస్తుతం అనేక గ్రామీణ కుటుంబాలు వంట కోసం పూర్తిగా ఎల్పీజీపై ఆధారపడుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా గ్యాస్ కనెక్షన్లు పొందిన కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బుకింగ్ గడువు పెరగడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది.

**ప్రభుత్వ వాదన**

గ్యాస్ సరఫరాపై ఒత్తిడి పెరగడంతో అందరికీ సమానంగా సరఫరా అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న గ్యాస్ నిల్వలను సమర్థంగా వినియోగించేందుకు వినియోగ నియంత్రణ అవసరమని అధికారులు పేర్కొంటున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ డెలివరీ వ్యవస్థ కొంత నెమ్మదిగా ఉండటం కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. దూర ప్రాంతాలకు సిలిండర్ల రవాణా ఖర్చులు పెరగడం, సరఫరా శృంఖలపై ఒత్తిడి పెరగడం వల్ల ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు సమాచారం.

**అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం**

ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న రాజకీయ, సైనిక ఉద్రిక్తతలు కూడా ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా చమురు మరియు గ్యాస్ రవాణా మార్గాల్లో అంతరాయం ఏర్పడింది.ఎర్ర సముద్రం మరియు హర్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో నౌకల రాకపోకలు మందగించడంతో గ్యాస్ దిగుమతులు ప్రభావితమయ్యాయి. ఈ పరిస్థితి దేశీయ మార్కెట్‌పై కూడా ప్రభావం చూపుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**సరఫరా సర్దుబాటు చర్యలు**

గ్యాస్ సరఫరా కొంతకాలం పాటు తగ్గే అవకాశం ఉన్నందున వినియోగాన్ని నియంత్రించడం ద్వారా పరిస్థితిని సమతుల్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ 45 రోజుల నిబంధన అమల్లో ఉండే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు.ఇది తాత్కాలిక చర్య మాత్రమేనని, పరిస్థితులు మెరుగుపడితే మళ్లీ పాత విధానాన్ని పునరుద్ధరించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**పెద్ద కుటుంబాలకు ఇబ్బందులు**

కొత్త నిబంధన ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పెద్ద కుటుంబాలకు సమస్యలను తెచ్చిపెట్టే అవకాశం ఉంది. సాధారణంగా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాల్లో ఒక గ్యాస్ సిలిండర్ గరిష్టంగా 20 నుంచి 25 రోజులు మాత్రమే సరిపోతుంది. అలాంటి పరిస్థితుల్లో మిగిలిన రోజుల్లో వంట ఎలా చేయాలనే ప్రశ్న తలెత్తుతోంది. చాలా కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఆలోచించాల్సి వస్తోంది.

**కట్టెల పొయ్యిల వైపు తిరుగు?**

గ్యాస్ అందుబాటులో లేకపోతే పల్లెల్లో ప్రజలు మళ్లీ కట్టెల పొయ్యిలను ఉపయోగించే పరిస్థితి రావచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో చాలా కుటుంబాలు సంప్రదాయ వంట విధానాలనే ఉపయోగించేవి.కానీ ప్రభుత్వ పథకాల ద్వారా గ్యాస్ వినియోగం పెరగడంతో కట్టెల వినియోగం తగ్గింది. ఇప్పుడు గ్యాస్ కొరత ఏర్పడితే పాత విధానాలకు తిరిగి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**ఆరోగ్య సమస్యలపై ఆందోళన**

కట్టెల పొయ్యిల వినియోగం పెరిగితే మహిళల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొయ్యి పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎక్కువసేపు వంటగదిలో ఉండాల్సి వస్తుండటంతో ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

**బ్లాక్ మార్కెట్ ఆరోపణలు**

గ్యాస్ కొరత ఉన్న సమయంలో కొందరు అక్రమంగా సిలిండర్లను నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలు పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. సాధారణ ధర కంటే ఎక్కువకు సిలిండర్లు అమ్ముతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు.

**పేదలపై ప్రభావం**

పేద కుటుంబాలపై ఈ పరిస్థితి మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉచిత గ్యాస్ కనెక్షన్లు పొందిన అనేక కుటుంబాలు ఇప్పుడు సిలిండర్ దొరక్క ఇబ్బందులు పడుతున్నాయని తెలుస్తోంది. కొంతమంది మళ్లీ కట్టెలు, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగించాల్సి వస్తోందని చెబుతున్నారు.

**గ్రామీణ ప్రజల ఆందోళన**

గ్రామీణ ప్రాంతాల్లో కొత్త నిబంధనపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. పట్టణాల్లో 25 రోజుల గడువు కొనసాగుతుండగా, పల్లెల్లో మాత్రం 45 రోజులు వేచి చూడాల్సి రావడం వివక్షగా భావిస్తున్నారని ప్రజలు అంటున్నారు. సమాన నిబంధనలు అమలు చేయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కూడా కోరుతున్నారు.

**ప్రభుత్వానికి సవాల్**

గ్యాస్ సరఫరా మరియు వినియోగ నియంత్రణ మధ్య సమతుల్యం సాధించడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకవైపు సరఫరా పరిమితులు ఉండగా, మరోవైపు ప్రజల అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ఉంది. అందువల్ల సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, దిగుమతులను పెంచడం వంటి చర్యలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

**పరిస్థితులపై పర్యవేక్షణ**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరా పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తోంది. అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రజలు గ్యాస్‌ను జాగ్రత్తగా వినియోగించాలని, అనవసర వినియోగాన్ని తగ్గించాలని కూడా సూచిస్తున్నారు.

**ముందున్న పరిస్థితి**

అంతర్జాతీయ పరిస్థితులు ఎలా మారుతాయన్నదే గ్యాస్ సరఫరాపై ప్రభావం చూపనుంది. మధ్య ప్రాచ్య ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గితే సరఫరా వ్యవస్థ మళ్లీ సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంది.అప్పటివరకు వినియోగ నియంత్రణ వంటి చర్యలు కొనసాగవచ్చని భావిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సమతుల్య నిర్ణయాలు తీసుకోవాలని అనేక వర్గాలు కోరుతున్నాయి.

# దిండి గోదారిపై ఎందుకంత ప్రేమ

- సంగెం భూ మాయ వెనక కుట్రదారులు ఎవరు
- దర్జాగా ధరణిలోనే అధికారుల చాతుర్యం
- నాలా కన్వర్షన్ గా మారిన భూదాన్ భూమి

**వికారాబాద్ మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

వడ్డించే వాడు మనోడైతే వెనకబంతిలో కూర్చున్నా పరవాలేదు అనే సామెత చందంగా అధికారులు మనకు సహకరిస్తే రికార్డుల్లో ఎలాంటి స్వభావం ఉన్న భూములైనా ఇట్టే మనకు అనుకూలంగా మారిపోతాయనడానికి రంగారెడ్డి జిల్లా సంగెం గ్రామంలోని భూదాన్ భూమినే నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రభుత్వ, అసైన్, భూదాన్ భూములు వంటివి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన అధికారులే వారికి అండగా నిలవడంతో ఆ గ్రామంలో భూదాన్ భూములు బడా వ్యాపారవేత్తల చేతుల్లోనికి వెళ్లిపోయాయి.

**అసలేం జరిగింది...?**

కేశంపేట మండలం సంగెం గ్రామంలోనీ సర్వే నెంబర్ 32/7 లో గల 1029 గుంటల భూదాన్ భూమినీ అమాయక రైతులకు డబ్బు ఆశ చూపి 2016 సంవత్సరంలో 13807/2016, 13808/2016 డాక్యుమెంట్స్ ద్వారా అక్రమంగా కొందరు రియల్ వ్యాపారులు ఎజిపిఎ చేసుకున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ ఏజీపీఏ తంతు ముగిసిన సరిగ్గా రెండు వారాల వ్యవధిలోనే సదరు రియల్ వ్యాపారి మళ్ళీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మేనేజ్ చేసి 14415/2016 డాక్యుమెంట్ నెంబర్ ద్వారా శివశంకర్ టపారియా అనే వ్యక్తికి భూదాన్ భూమిని విక్రయించారు. ఇలా భూదాన్ భూమిని కొన్న శివశంకర్ టపారియా సరిగ్గా మూడు నెలల కాలం తరువాత సదరు భూదాన్ భూమి డాక్యుమెంట్లను తెలివిగా రంగారెడ్డి మహేశ్వరంలోని ది కాస్మోస్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లో డిపాజిట్ చేసి లోన్లు కూడా తీసుకున్నాడు. ఆ తరువాత 2021 సంవత్సరం డిసెంబర్ 27 న శివ శంకర్ టపారియా నుండి దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ధరణి లో సదరు భూమిని డాక్యుమెంట్ 4135/2021 ద్వారా కొనుగోలు చేసి భూదాన్ భూమినీ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ గా కన్వర్షన్ కూడా చేయించారు. ఇంకే ముందు ధరణి, ప్రస్తుతం భూ మాత రికార్డుల్లో సదరు భూములు దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున దర్శనమివ్వడమే గాక నాలా కన్వర్షన్ జరిగినట్లు చూపుతున్నాయి. ఇందులో కొసమెరుపు ఏమిటి అంటే ధరణి, భూ మాత రికార్డుల్లో అధికారులు నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ గా కన్వర్ట్ చేసిన భూములు భూదాన్ పట్టా భూములేనని చూపుతున్నాయి. మరి భూదాన్



భూముల జోలికి పోవద్దని తెలిసినా అధికారులు దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై ఎందుకంత ప్రేమ చూపారనేది ప్రశ్నార్థకం.

**పేదల భూముల్లో పెద్దల దర్జా...**

నిరుపేదలు ఉండాల్సిన భూములను అక్రమ పద్ధతిలో తమ పేర్లపై మార్పిడి చేసుకోవడమే కాకుండా ఆ భూముల చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేసి దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెద్దలు దర్జా ప్రదర్శిస్తున్నారు. రూ.30 కోట్ల విలువైన భూములను తమ కబందాల్లోకి తీసుకోవడంలో అధికారులు బడా బాబులకు జీ హుజూర్ అన్నట్లు తెలుస్తుంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా అమోయ్ కుమార్ పనిచేస్తున్న సమయంలోనే ఈ భూదాన్ భూమీ ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, నాలా కన్వర్షన్ జరిగి పోయింది. భూదాన్ భూముల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న సదరు కలెక్టర్ ఆదేశాల మేరకే కింది స్థాయి సిబ్బంది పనిచేశారా...? లేక డబ్బులకు కక్కుర్తి పడి ఇలా చేశారా అనే పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంగెం లో జరిగిన ఈ భూదాన్ భూమాయ గురించి 'వార్త' పత్రికలో ప్రధానంగా కథనం స్థానికంగా సంచలనం సృష్టించింది. సంగెం లో భూదాన్ భూముల్లో ఇంత కుట్ర జరిగిందా అని అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అప్పుడు అధికారులు అలా చేస్తే ఇప్పుడు ఈ తతంగమంతా బయటకి రావడంతో ప్రస్తుతం ఉన్న అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

- మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్

**వలిగొండ మార్చి 12(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ రోజు గురువారం రోజున ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వలిగొండ మండల కేంద్రంలో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనకు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు ఈ జిల్లాలో వలిగొండ మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయికుమార్ నాయకులు ఉదయ్ సల్మాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## గోవా తరహాలో సూర్యలంక బీచ్ అభివృద్ధి

**బాపట్ల,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో సూర్యలంక బీచ్ అభివృద్ధిపై కలెక్టర్ పీపీటీ ద్వారా నివేదిక సమర్పించారు. దీనిపై ముఖ్యమంత్రి కలెక్టర్‌ను అభినందించారు. బీచ్ షాక్స్ ఏర్పాటుకు పాలసీకి తుది ఆమోదం లభిస్తే అభివృద్ధి పనులు వేగంగా చేపడతామని కలెక్టర్ తెలిపారు. గోవాలో అధికారులు పర్యటించి అక్కడి బీచ్ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించినట్లు ఆయన చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## డ్రగ్స్ నిర్మూలనపై అశ్వరావుపేటలో అవగాహన సదస్సులు

**అశ్వరావుపేట,మార్చి 12(ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట మున్సిపాలిటీతో పాటు అశ్వరావుపేట మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, యువత భవిష్యత్తుపై దాని ప్రభావం గురించి అధికారులు, నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థిని-విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, ప్రెస్ & మీడియా ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ యూనియన్ సభ్యులు, రాజకీయ నాయకులు, మండల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సమాజం మత్తు పదార్థాల రహితంగా ఉండేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీతో పాటు మొత్తం నాలుగు గ్రామాల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు.




## సీనియర్ పాత్రికేయుడు నాగని రామచంద్రయ్యను పరామర్శించిన మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్,మార్చి 12(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాగని రామచంద్రయ్యను షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన రామచంద్రయ్య ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి షాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పాత్రికేయులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, సోలిపేట్ మాజీ సర్పంచ్ కావలి గోపాల్, సీనియర్ పాత్రికేయులు పోనమోని రమేష్ యాదవ్, దర్పల్లి రవీందర్ గౌడ్, వెంకటేష్ యాదవ్,బర్క నరేందర్, కుమ్మరిగూడ వార్డు సభ్యుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగ

**కొండాపూర్ మార్చి 12(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదవిద్యార్థులకు అండగా నిలుస్తూ గంగాపతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సన్నప్పగారి సంతోష్ మరియు సతీష్ మల్కాపూర్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయం సందర్భంగా పాడ్ మరియూ పెన్నులు పంపిణి చేసారు. తను చదువుకున్న స్కూల్లో సేవా కార్యక్రమాలు చేయడము ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. వాళ్ల అమ్మానాన్నల గుర్తుగా గణపతి ఫౌండేషన్ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మల్కాపూర్ స్కూల్ కి సి ఎస్ ఆర్ నిధులు తేవడంలో పూర్తి సేవా సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాపూర్ సర్పంచ్ అనిల్,హెడ్ మాస్టర్ యాదగిరి మరియు వారి అధ్యాపక బృందం ,ఆదర్శ పాఠశాల చైర్మన్ షహీదా, ఉపసర్పంచ్ ప్రవీణ్,వార్డు సభ్యులు అజగర్ అలీ,లక్ష్మణ్, ముస్కాన్ ఫహీం,శ్వేతా అనంతయ్య,శ్రీశైలం, వెంకట్, సందీప్,నరేష్,అనిల్,ప్రవీణ్ పాల్గొన్నారు.




## మేరా యువభారత్,సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

మేరా యువభారత్,సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నసురుల్లాబాద్ మండలంలోని సంగం తండాలో గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్య, అంగన్వాడి సూపర్వైజర్ సుమలత చేతులమీదుగా గర్భిణీ మహిళలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ ఒకనాడు ఈ దేశంలో మహిళలు వంటింటికి మాత్రమే పరిమితం చేశారు. కనీసం ఓటు హక్కు కూడా లేని రోజులవి చదువుకుందాం అంటే కనీసం ఇంటి గడపను దాటించేవారు కాదు కానీ నేడు అదే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతూ అంతరిక్షంలోనూ మహిళలే ముందుకు దూసుకుపోతున్నారు మహిళలు లేని ఇల్లు శూన్యం అలాంటి మహిళల గౌరవించుకోవడానికి ఈ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అందులో సంగం గ్రామంలో యువకులు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మా తరఫున వారికి కృతజ్ఞతలు నేడు ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఏ రంగంలో నైనా మహిళలదే కీలకపాత్ర ఇంకా కొన్ని చోట్ల మహిళలకు సరైన స్థానం లభించడం లేదు మహిళా అంటే అబలా కాదు అని నిరూపించుకునే మరింత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మా గ్రామంలో ప్రతి సంవత్సరం గర్భిణీ మహిళలకు సరికొత్తగా ఒక అన్నయ్యగా ఈ సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాము అలాగే మా గ్రామంలో సేవలందిస్తున్న ఒక అంగన్వాడీ టీచర్ ఒక ఆశ వర్కర్ ఒక ఏఎన్ఎం ఒక అంగన్వాడి హెల్పర్ ఒక పారిశుద్ధ్య కార్మికురాలు ఇలా ఒక రంగంలో కాకుండా గ్రామంలో సేవలందిస్తున్న మహిళలందరికీ గౌరవించుకోవడం మా గ్రామం యువకుల తరపున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అన్నారు మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుంది ఒక సమాజం ఆరోగ్యవంతంగా ఉంటూ దేశం ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు కావున ప్రతి ఒక్క మహిళల నో గౌరవించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత కవిత జుబేదా ఏఎన్ఎం శాంతి ఆశా వర్కర్ అక్షయ తదితరులు పాల్గొన్నారు.



## సొంత మండలానికి రోడ్డు వేయలేని ఎమ్మెల్యే ₹1000 కోట్లు ఎలా తెస్తారు?

**వనపర్తి,మార్చి 12(ప్రజాక్షేత్రం):**


సొంత మండలానికి కూడా బీటీ రోడ్డు వేయలేని ఎమ్మెల్యే నియోజకవర్గానికి ₹1000 కోట్ల నిధులు తెచ్చామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ విమర్శించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి జిల్లా నాగవరం శివారులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో జరిగిందని తెలిపారు. నూతన భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు రాజపేట సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో 2026-27 విద్యాసంవత్సరం నుంచి బాలవికాస్ 1 నుంచి 3, అలాగే 1 నుంచి 5 తరగతుల వరకు ఒకో సెక్షన్‌తో తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రతి ఏడాది తరగతులు దశలవారీగా పెంచుతారని వివరించారు. మాజీ ఎంపీ పోతుగంటి రాములు కృషి వల్లే కేంద్రీయ విద్యాలయం మంజూరైందని, కానీ ఎమ్మెల్యే మేఘారెడ్డి తానే సాధించినట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. కేంద్రీయ విద్యాలయానికి కేంద్రం, రాష్ట్రం ఇచ్చిన నిధుల వివరాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు భాషెట్టి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా విద్యాశాఖ అధికారి రాజు వినతిపత్రం అందజేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులు

**కామారెడ్డి జిల్లా మార్చి 12 (ప్రజాక్షేత్రం)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎస్ ఎస్ సి పరీక్షలలో ఎక్కువ మొత్తంలో ఇన్విజిలేటర్లుగా ఎస్జిటిలకు విధులు కేటాయిస్తున్నారు,దాని వల్ల ప్రాథమిక పాఠశాలలకు ఇబ్బందులు వస్తున్నాయని అందుకు గాను,ఎస్ ఎస్ సి పరీక్షలలో ఎస్జీటీలను మినహాయించాలి,ఈ సంవత్సరం నిర్వహించబోయే జనగణన 2026లో నందు ఎస్జీటీ ఉపాధ్యాయులందరికీ యధావిధిగా డ్యూటీలు కేటాయించాలి.ఎందుకంటే గత సంవత్సరం SEAS సర్వే చేయడానికి ఎస్ జి టి లను పూర్తిగా కేటాయించారు. గత సంవత్సరం డ్యూటీలు కేటాయించినట్టే ఈసారి కూడా 2026 జనగణనకు ఎస్ జి టి లకు అందరికీ పూర్తి విధులు కేటయించాలి.ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు మరియు సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులకు సూపర్వైజర్ గా డ్యూటీలు కేటాయించాలి.03.2025 లో SEAS సర్వేలో పాల్గొన్న ఎస్ జి టి ఉపాధ్యాయులకు గౌరవేతనం ఇప్పటివరకు రాలేదు, కావున వారికీ గౌరవ వేతనం మంజూరు చేయుట గురించి చర్యలు తీసుకోగలరు.ఈ కార్యక్రమంలో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్,మహ్మద్ ముజమిల్,మఠం,ప్రవీణ్ కుమార్, నంద్యాల రవి కుమార్,వెంకటేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.





## పట్టణంలో సివిల్ సప్లై డీటీ షరీఫ్ ఆధ్వర్యంలో హోటళ్లలో దాడులు

**కామారెడ్డి జిల్లా మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో పట్టణంలో హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై సివిల్ సప్లయ్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో హోటళ్లలో అక్రమంగా వినియోగిస్తున్న 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.హోటల్ యజమానులపై కేసులు.. సంబంధిత హోటల్ యజమానులపై బాన్సువాడ మొత్తం పది కేసులు నమోదు బాన్సువాడ సప్లయ్ రెడ్స్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లలో వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను తెలంగాణ ఎన్ఫోర్స్మెంట్ న్యూస్ వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ వయోలేషన్స్ ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. అలా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటల్ తనిఖీ



లు అధికారులు హెచ్చరించారు.హోటళ్ల మూసివేత..దాడుల నేపథ్యంలో కొంతమంది హోటల్ యజమానులు గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో తమ హోటళ్లను తాత్కాలికంగా మూసివేశారు. బాన్సువాడలో వంట గ్యాస్ సరఫరా తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగిందని, గ్యాస్ పక్కదారి పడకుండా ఉండేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని బాన్సువాడ డివిజన్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ ఖాదర్ షరీఫ్ తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

**చీరాల,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని చీరాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చీరాల వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్‌లోని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

- నియోజకవర్గ అభివృద్ధే ప్రధమ లక్ష్యం : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

**చీరాల మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. గురువారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చర్చలు జరుపుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకుందామని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ నేపథ్యంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.70 కోట్ల 66 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అంచనా ఖర్చు రూ.69 కోట్ల 72 లక్షలుగా పరిగణించారు. చైర్మన్ ప్రతిపాదనను వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆమోదించారు.అనంతరం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొత్తం 118 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తానికి కౌన్సిల్ సమావేశం ఎలాంటి వాదనలకు తెరతీయకుండా ప్రశాంతంగా ముగిసింది.



# మంత్రి సీతక్క చొరవతో ఏజెన్సీ మండలం కొత్తగూడ లో డిగ్రీ కళాశాల మంజూరు

- ₹5కోట్ల తో డిగ్రీ కళాశాల భవనం మంజూరు
- ఒక కోటి పది లక్షలతో ఫర్నిచర్ మంజూరు
- ఆనందంతో ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు నాయకులు
- మండల కేంద్రంలో సంబరాలు
- కొత్తగూడ, గంగారం మండలాల మారుమూల గ్రామాల విద్యార్థులకు ఒక వరం
- వజ్జ సారయ్య

**కొత్తగూడ మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పండగ వాతావరణం నెలకొంది కొత్తగూడ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వేల కొత్తగూడెం మండల ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన ప్రాంతమైన కొత్త కూడా ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు డిగ్రీ దూర ప్రాంతాలకి వెళ్లి అభ్యసించాల్సి వొచ్చేది. డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ప్రయాణ బాధలు తప్పాయి దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ మండల విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరింది. మహబూబాబాద్ జిల్లా లోని ఏజెన్సీ మండలమైన కొత్తగూడ మారుమూల ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సంకల్పంతో, మంత్రి సీతక్క గారు ప్రత్యేక చొరవ తీసుకొని, 5 కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేయించారు. ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ విద్యను అభ్యసించలేక మధ్యలోనే చదువు ఆపేస్తున్న పేద విద్యార్థులకు ఈ కళాశాల ఒక వరం అని పేర్కొన్నారు.

కొత్తగూడ మండలంలో డిగ్రీ కాలేజీ లేక కిలోమీటర్ల దూరం ప్రయాణించే కష్టాలకు ఇక స్వస్తి. ఉన్నత చదువుల్లో రాణించాలనే సీతక్క గారి ఆశయానికి ఇది నిదర్శనం. బంగారు భవిష్యత్‌కు ఇది ఒక వరం మండలం ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు శ్రీ కుంజ కుసుమాంజలి సూర్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి కొత్తగూడ





బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి వీరనేని వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ మల్లెల రణధీర్ మాజీ సర్పంచ్ కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లెపు రంజిత్ బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు సిరిగిరి సురేష్ కొత్తగూడ కాంగ్రెస్ సోషల్ మీడియా రాజు బీరెల్లి సతీష్ చొప్పరి కుమార్ యాదగిరి కిరణ్ పెండ్యాల సారంగపాణి, తేజావత్ దేశీయ పార్వతి గట్టి నాగరాజు,సోమనర్సు,భూక్య రాజు,జాటోత్ బాలు, తాటికాయల వెంకటేష్, సోలేం వెంకన్న,ఇర్ప వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## సీఐ శివకుమార్, ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**మక్తల్ ప్రతినిధి మార్చి 12(ప్రజాక్షేత్రం):**

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఆటోలో ఎక్కువగా ఎక్కించకూడదని, ప్రతి వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రయాణికుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఫేక్ కాల్స్, ఫేక్ లింకులు లేదా ఏపీకే ఫైల్స్‌ను మొబైల్ ఫోన్లలో ఓపెన్ చేయకూడదని, అనుమానాస్పద మెసేజ్‌లు లేదా కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నేరమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందారు. పోలీసులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటిస్తామని ఆటో డ్రైవర్లు తెలిపారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే గొంది మాధవ రెడ్డి,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.

**నర్సంపేట మార్చి 12(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు జాతీయ,రహదారుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మహబూబాబాద్ ఔటర్ రింగ్ రోడ్,డోర్నకల్ ఔటర్ రింగ్ రోడ్,పార్లమెంట్ పరిధిలోని కొత్త రోడ్లు ప్రతిపాదనలు మరియు పెండింగ్ లో ఉన్నటువంటి NH అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి ని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ బలరాంనాయక్ తెలిపారు.



## గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి: బాపట్ల ఎస్పీ బి ఉమామహేశ్వర

**బాపట్ల,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

గ్యాస్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సరికొత్త సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనే అపోహలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని ప్రజలను మోసం చేస్తున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం వెతికే వారినే లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామని, అదనపు సిలిండర్లు కేటాయిస్తామని సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని తెలిపారు. వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులు పంపి ముందుగా డబ్బులు చెల్లించాలని కోరుతూ మోసాలు చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి సందేశాలు వస్తే ప్రజలు నమ్మకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని ఎస్పీ సూచించారు. గ్యాస్ బుకింగ్ లేదా



ఆన్‌లైన్ చెల్లింపుల కోసం కేవలం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లు లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే సంప్రదించాలని తెలిపారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియజేయకూడదని హెచ్చరించారు. జిల్లాలో వంట గ్యాస్ నిల్వలపై తప్పుడు ప్రచారం చేస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.inవెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్నులు బహుకరణ

**మక్తల్ మార్చి 12(ప్రజాక్షేత్రం):**

మక్తల్ వాసవి క్లబ్ మరియు ఆధ్వర్యంలో మాగనూరు మండలం వడ్వాట్ గ్రామం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఇట్టి జామెంట్రీ బాక్స్ దాత వాసవి క్లబ్ వి 108 ఏ డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ శ్రీ మన్నాని నాగరాజు సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది, అలాగే పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు మోటివేట్ చేస్తూ, నేటి బాలలే రేపటి పౌరులు అని, పరీక్షల్లో బాగా రానించి అటు పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచుకు తల్లిదండ్రులకు పేరు తేవాలని, భవిష్యత్తులో కాబోయే ఐపీఎస్,ఐఏఎస్, డాక్టర్ లు కావాలని కోరుతూ, జామెంట్రీ బాక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది .ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 550 వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సిల్వర్ మెడల్ అందజేస్తానని మన నాగరాజు హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, వనిత క్లబ్ అధ్యక్షులు కల్వల ప్రసన్న కిషోర్, ప్రధాన కార్యదర్శి నరహరి తిరుపాల్ శెట్టి ,కోశాధికారి తాళంపల్లి పవన్,మాజీ అధ్యక్షులు పాలుట్ల సుష్మ,క్లబ్ సభ్యులు చల్లా రూప,శెట్టిజ్యోతి,కొండ హరీష్ మరియు పాఠశాల అధ్యాపక బృందము వడ్వాట్ గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ జి .రవీందర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంది మాధవ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.



**నర్సంపేట మార్చి 12(ప్రజాక్షేత్రం):**
ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు జాతీయ,రహదారుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మహబూబాబాద్ ఔటర్ రింగ్ రోడ్,డోర్నకల్ ఔటర్ రింగ్ రోడ్,పార్లమెంట్ పరిధిలోని కొత్త రోడ్లు ప్రతిపాదనలు మరియు పెండింగ్ లో ఉన్నటువంటి NH అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి ని కోరారు. కేంద్రమంత్రినితిన్‌గడ్కరీ సానుకూలంగాస్పందించినట్లుఎంపీబలరాంనాయక్ తెలిపారు.

## గ్రామ అధ్యక్షులకు కీలక బాధ్యతలు

- **శివసేన రెడ్డి.**

**వనపర్తి,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి గ్రామ స్థాయి నాయకత్వానికి మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని అన్నారు. టీపీసీసీ అధిష్టానం ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నుకోబడిన మండల, పట్టణ అధ్యక్షుల కార్యవర్గ సమావేశం గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి సంస్థాగత ప్రక్షాళన చేపట్టనున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులకు సముచిత ప్రాధాన్యం ఇచ్చి బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా పార్టీ వ్యవస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు. గతంలో పదవులు చేపట్టి సక్రమంగా పని చేయని పరిస్థితులు ఉన్నాయని, ఇకపై అలాంటి పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు. ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలో గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, వారి కార్యవర్గాలకు త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకుని పార్టీపై ప్రతిపక్షాలు చేసే విమర్శలకు తగిన విధంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్,మున్సిపాలిటీ ఛైర్మన్ మాధవి రమేష్,వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్,ఓబీసీ నాయకుడు కోట్ల రవి,మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, మండల అధ్యక్షుడు రవి కిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సాయి చరణ్ రెడ్డి,ఆదిత్య, పాండు సాగర్,సీనియర్ నాయకులు రహీమ్,జనార్దన్ సాగర్,తిరుపతయ్య,బి.కృష్ణ, చంద్రమౌళి,కదిరే రాములు తదితరులు పాల్గొన్నారు.




## భువనగిరిలో సర్పంచుల ఆగ్రహం

**వలిగొండ మార్చి 12(ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరిలో నిర్వహించిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచులకు శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2 BRS నియోజకవర్గానికి చెందిన సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. NGNRS నిధుల విషయంలో ఎమ్మెల్యే కక్షపూరితంగా వ్యవహరిస్తూ BRS సర్పంచుల గ్రామాలకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచులు శిక్షణ శిబిరంలోనే "MLA డౌన్ డౌన్" అంటూ సభా ప్రాంగణంలో నినాదాలు చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని అధికారులను BRS సర్పంచులు కోరారు.



# కొట్టేసిన కేసులో సీబీఐ 'చిల్లర' రాజకీయం

- **కేంద్ర పాలకుల అల్పసంతోషం కోసమే హైకోర్టులో అప్పీల్ డ్రామా**
- **కప్పాటి పాండురంగారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాక్షేత్రం):**
రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కల్వకుంట్ల కవిత పై మోపిన అబద్ధపు కేసుల్లో సీబీఐ ఆడుతున్న నాటకాలు మరోసారి బట్టబయలయ్యాయని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి విలేఖరులకు అందించిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆధారాలు లేక ట్రయల్ కోర్టు కొట్టేసిన కేసులో మళ్ళీ అప్పీల్‌కు వెళ్లడం సీబీఐ 'మేకపోతు గాంభీర్యాన్ని' ప్రదర్శించడమేనని ఆయన దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఛీత్కారం సీబీఐ అధికారులపై విచారణ మూడేళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత, కవిత పై ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెబుతూ రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసును కొట్టివేసిన సంగతి అందరికీ తెలిసిందే. కేవలం కేసు కొట్టేయడమే కాదు, తప్పుడు విచారణ జరిపిన సీబీఐ అధికారిపైనే విచారణకు ఆదేశించడం ఆ సంస్థకు చెంపపెట్టు వంటిదని పాండురంగారెడ్డి అన్నారు. గతంలో కవిత ఫోన్లు ధ్వంసం చేశారని సీబీఐ చేసిన అసత్య ప్రచారాన్ని గుర్తు చేస్తూ, ఆమె స్వయంగా కోర్టుకు ఫోన్లు సమర్పించడంతో సీబీఐ అభాసుపాలైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర పాలకుల మెప్పు కోసం దర్యాప్తు సంస్థలు ఎంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయో దీనిని బట్టే అర్థమవుతోందన్నారు.

**ఢిల్లీ హడావుడి - ప్రజా ధనం వృథా**
స్థానిక సిబ్బంది ద్వారా ఇచ్చే నోటీసుల కోసం ఢిల్లీ నుంచి అధికారులు రావడం, ఖర్చులు దండగ చేయడం తప్ప ఇందులో కొత్తదనం లేదని, ఇది కేవలం మీడియాలో హడావుడి సృష్టించి అల్పసంతోషం పొందే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు.

**న్యాయవ్యవస్థపై నమ్మకం**
"గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి గారు చేసిన వ్యాఖ్యలు సీబీఐ, ఈడీల పనితీరుకు అద్దం పట్టాయి. మూడేళ్లు వందల మందిని విచారించినా చివరకు రౌస్ అవెన్యూ కోర్టులో నిలవని ఆధారాలు, హైకోర్టులోనో, సుప్రీంకోర్టులోనో నిలుస్తాయని అనుకోవడం వారి భ్రమే" అని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువ మాట్లాడలేమని చెబుతూనే, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని, కవిత నిష్కళంకమైన నాయకురాలిగా మరోమారు నిరూపణ జరుగుతుంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి.

- **రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**వనపర్తి,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**
ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేసి వారి మెప్పు పొందాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం వనపర్తిలోని కళ్యాణసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రజాప్రతినిధి రోజూ ఉదయం రెండు గంటల పాటు 20 నుంచి 30 ఇళ్లను సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయమని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవడం ద్వారా ప్రజాప్రతినిధులు-ప్రజల మధ్య బంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రాబోయే గ్రామసభల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు తప్పనిసరిగా కంప్యూటర్‌లో నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. ఏ దరఖాస్తు కూడా 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ కనీసం ఒక గంట నడక అలవాటు చేసుకోవాలని సూచించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాలతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో నీటి, విద్యుత్ వృథాను అరికట్టాలని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఏప్రిల్‌లో నిర్వహించే గ్రామసభల ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల మధ్య బంధం బలోపేతం కావాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







## నర్సంపేట 22 వ వార్డు ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుడమే నా లక్ష్యం

- **కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్**

**నర్సంపేట్ మార్చి 12 (ప్రజాక్షేత్రం):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి & నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 22వ వార్డు సర్వాపురం ఎస్సీ కాలనీలో,ఎమ్మెల్యే దొంతిమాధవ రెడ్డి సహకారంతో ప్రజా అవసరాల కోసం బోర్ వేయించి మీటర్ బిగించడం జరిగింది.వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ వల్ల ఐదు రోజుల నుండి వార్డు ప్రజలకు నిత్య అవసరాలకు నీటి ఇబ్బందులు గ్రహించిన వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి బాణాల ప్రసన్న శ్రీనివాస్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించడం జరిగింది.వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో జరుగుతున్న పనులను ప్రజలకు వివరిస్తూ మిగతా పనులన్నీ కూడా వీలైనంత వేగంగా పూర్తి చేస్తామన్నారు.





# మహిళలకు చేరువగా జాతీయ మహిళా కమిషన్

- **మహిళల సమస్యల పరిష్కారానికి 'జన్ సున్వాయ్'**
- **మల్కాజిగిరిలో 30 కేసులపై మహిళా జన్ సున్వాయ్ విచారణ**

**కాప్రా,మార్చి 12(ప్రజాక్షేత్రం):**
దేశం నలుమూలల నుండి జాతీయ మహిళా కమిషన్‌కు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, అయితే బాధిత మహిళలు అందరూ ఢిల్లీ వరకు రావడం సాధ్యం కాకపోవడంతో వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ తెలిపారు.
మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారంలో జాతీయ మహిళా కమిషన్‌తో పాటు స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే త్వరితగతిన న్యాయం అందించవచ్చన్నారు. 'జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు' అనే కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 100 జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించి 15 నుండి 20 వేల కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 30 కేసులపై విచారణ జరిపినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, అదనపు డీజీపీ చారుసిన్హా, జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.








## వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **ముఖ్య అతిథిగా పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్.**

**బంగారుపాళ్యం మార్చి 12(ప్రజాక్షేత్రం):**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కరిడి వారిపల్లి నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కరిడి వారి పల్లి సర్పంచ్ ఆశ రాజేష్ సహకారంతో ఘనంగా నిర్వహించి, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, జై వైయస్సార్ జై జై వైయస్సార్ అంటూ కార్యకర్తల ఆధ్వర్యంలో నినాదాలు హోరెత్తించారు. తదుపరి డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన వారికి స్వీట్స్ పంచిపెట్టారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వంతో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు ఎంతోదెబ్బతిన్నారని, రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పూతలపట్టు నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్,రాష్ట్ర పాలయకిరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు లలిత థామస్, మండల జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి,జయ కుమార్,మండల కోఆపరేటివ్ మాజీ చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,ఎల్లప్ప, మొగిలిశ్వర్,గోవింద స్వామి, సర్దార్,రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,ఆర్.కామరాజు,తగ్గువారి పల్లి సర్పంచ్ పి.వాణిప్రియ,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు,జిల్లా యువత మాజీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జయశంకర్, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు సుబ్రమణ్యం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువత అధ్యక్షులు గజేంద్ర, మాజీ యువత అధ్యక్షులు జగదీష్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్, బిసి నాయకులు కరుణాకర్,తగ్గువారి పల్లి వైసిపి నాయకులు షాకీర్, ఖాదర్ బాషా,ముబారక్,ఎం వి గిరి కుమార స్వామి,స్థానిక కరిడి వారిపల్లి సర్పంచ్ ఆశ రాజేష్, కన్వీనర్ రాఘవరెడ్డి,ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ఆటో బాబు, కరిడివారిపల్లి యువత,సోషల్ మీడియా మోహన్,యువత శ్రావణ్,శివకుమార్,అశోక్, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రణాళికలలో గ్రామఅభివృద్ధి పనులు.

**నారాయణపేట మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

మద్దూరు మండలంలోని అచ్చంపల్లి గ్రామపంచాయతీ గురువారం రోజు దుకాణదారుల దగ్గర తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వగలరు గ్రామంలోని పారిశుద్ధ్య పరిశుభ్రతకు సహకరించగలరని. దుకాణదారుల యజమానులకు సూచించారు అదేవిధంగా గ్రామంలోని వార్డులను రోడ్లపై ఉన్నటువంటి పిచ్చి మొక్కలు చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరా సుదర్శన్ రెడ్డి ఉప సర్పంచ్ జీ దేవేంద్రమ్మ వార్డు నెంబర్లు మాజీ సర్పంచ్ పల్లె ఆంజనేయులు పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ అనిత పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో రోడ్డుపై ఇటుకలు పేర్చి ట్రాఫిక్‌కు అడ్డంకి

- **అక్రమ బాత్రూం కూల్చివేతపై ఇంటి యజమాని ఆగ్రహం**

**శంకర్‌పల్లి, మార్చి 12(ప్రజా-క్షేత్రం):**



మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడంతో ఆగ్రహానికి గురైన ఇంటి యజమాని రహదారిపై ఇటుకలు పేర్చి వాహనాల రాకపోకలను అడ్డుకున్న ఘటన శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. మున్సిపాలిటీ 14వ వార్డ్ శ్రీరామ్‌నగర్ కాలనీలో 60 ఫీట్ల రోడ్డుపై హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రమేష్ గౌడ్ అక్రమంగా బాత్రూం నిర్మించినట్లు స్థానికులు తెలిపారు. రహదారి ఆక్రమణ వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు బుధవారం అక్కడికి చేరుకుని అక్రమంగా నిర్మించిన బాత్రూం నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో మనస్తాపానికి గురైన రమేష్ గౌడ్ తన భార్య గాయత్రి గౌడ్‌తో కలిసి కూల్చిన ఇటుకలను రోడ్డుపై అడ్డంగా పేర్చి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే రోడ్డును మూసివేయడంతో ఉద్యోగాలకు వెళ్లే వాహనదారులు, పాఠశాల బస్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు కాలనీవాసులు తెలిపారు. గతంలో కూడా భారీ వాహనాలు తమ ఇంటి ముందు నుంచి వెళ్లవద్దని బెదిరింపులు చేసినట్లు వారు ఆరోపిస్తున్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్నానని చెప్పుకుంటూ ఎవరూ ఏమీ చేయలేరని విర్రవీగుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. రహదారిపై ఇటుకలు పేర్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు పోలీసు, మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది

- **నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాక్షేత్రం):**

ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత ,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.కె.శ్రీదేవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని, ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా RKVY కూరగాయల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలలో ప్రమాదకరంగా మారిన చెట్టు

- **జెడ్పీ హైస్కూల్‌లో చెట్టు ముప్పు**

**శంకర్‌పల్లి, మార్చి 12(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టు విరిగే ప్రమాదంలో ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఈ చెట్టు భాగం ఇప్పటికే చీలిపోవడంతో ఎప్పుడు పడిపోతుందోనన్న భయం నెలకొంది. చెట్టు కిందగానే విద్యార్థులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించాలి లేదా



తగిన చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్లలో డబ్బాలను తొలగించండి



- **హిందూ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ విన్నపం**

**శంకర్‌పల్లి మార్చి 12(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గల కాలనీలలో, మెయిన్ రోడ్లలో అక్రమంగా వేసుకున్న డబ్బాలను తొలగించాలని హిందూ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్ కు ఆయన కార్యాలయంలో రాజ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ 14వ వార్డ్ లోనే కాకుండా పట్టణ పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న డబ్బాలను తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరారు. శ్రీరామ్ నగర్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డుపై అక్రమంగా వేసుకున్న డబ్బాలను తొలగించి వీరాంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు. డబ్బాలు రోడ్డుపై ఉండడంవల్ల వాహనాల రాకపోకలకు, ప్రజలు నడవడానికి ఇబ్బందికరంగా ఉందని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వెంటనే చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని కాలనీ వాసులకు, పట్టణ ప్రజలకు న్యాయం చేయగలరని మొరపెట్టుకున్నారు.



## వనపర్తి డిపోకు ఆదాయ వృద్ధి

- **కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగారెడ్డి.**

**వనపర్తి,మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ప్రజా రవాణా సేవలను మెరుగుపర్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి ఆర్టీసీ డిపోకు చేరిన నాలుగు నూతన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుతం ఆదాయం పెరుగుతున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వ కాలంలో వనపర్తి డిపోకు రోజువారీగా సుమారు రూ.4 లక్షల వరకు మాత్రమే ఆదాయం ఉండేదని, ప్రస్తుతం అది రూ.30 నుంచి రూ.35 లక్షల వరకు పెరిగిందని ఎమ్మెల్యే వివరించారు. గత రెండేళ్లలో వనపర్తి డిపోకు దాదాపు రూ.10 కోట్లకు పైగా ఆదాయం లభించినట్లు చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వనపర్తి డిపోకు 15 పల్లె వెలుగు బస్సులు, 11 ఎక్స్‌ప్రెస్ బస్సులు, 2 డీలక్స్ బస్సులు, 4 ఎలక్ట్రిక్ బస్సులు అందాయని తెలిపారు. మొత్తం 32 కొత్త బస్సులు డిపోకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం డిపోలో 118 బస్సులు నడుస్తున్నాయని, త్వరలోనే మరో 30 నుంచి 40 కొత్త బస్సులను తీసుకురానున్నట్లు వెల్లడించారు.

మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి వారికి నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్,వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాసిపేట్ టౌన్ మార్చి 12 (ప్రజాక్షేత్రం):**

సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన క్యాంపు కార్యాలయంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి వారికి హృదయపూర్వక హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ గడీల రాంరెడ్డి పటేల్ గారు ప్రజా సేవలో నిరంతరం ముందుండి పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా రాంరెడ్డి పటేల్ ను ప్రజలు మరింతగా ఆశీర్వదించాలని, వారు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని పులిమామిడి రాజు ఆకాంక్షించారు.
 ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, ఆత్మకూర్ సర్పంచ్ బింబాధర్ చారి, వెంకటాపూర్ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్,నల్ల శంకర్,వైద్యం పవన్,పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్,అఖిల్,తాలెల్మ రాము, సోమ శంకర్ నాయకులు,ప్రజాప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఒంటిపూట బడులు.. ఈ నెల 15 నుంచి కొత్త వేళలు

- వేసవి తాపం దృష్ట్యా తెలంగాణలో ఒంటిపూట బడుల నిర్వహణ
- ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు మారిన పనివేళలు
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు
- పదో తరగతి ప్రత్యేక క్లాసులు యథాతథంగా కొనసాగింపు
- అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తించనున్న నిబంధనలు

**హైదరాబాద్ మార్చి 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పనివేళల్లో మార్పులు చేసింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు (హాఫ్‌డే స్కూల్స్) నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట విధానంలోనే నడుస్తాయి. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి. తరగతులు ముగిసిన వెంటనే మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. అయితే, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షలు



జరిగే రోజుల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుంది. మిగతా రోజుల్లో ఈ కేంద్రాలు కూడా సాధారణ హాఫ్‌డే టైమింగ్స్‌ను పాటిస్తాయి.

## రేపటి నుంచి 'పది' తరగతి పరీక్షలు.

- ఎంఈఓ శంకర్ రాథోడ్

**రాజేంద్రనగర్, మార్చి 12(ప్రజాక్షేత్రం):**

ఈనెల 14 నుండి 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 16 వరకు 10వ తరగతి పరీక్షలు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అయిన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని మొత్తం విద్యార్థులు 5080 బాల బాలికలు ఉండగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు924, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు 4,156, ఉన్నట్టు ఆయన తెలియజేశారు. పరీక్ష కేంద్రాల సంఖ్య 22, పర్యవేక్షణ సిబ్బంది 22 మంది చీఫ్ సూపరిండెంట్లు, 22 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు 264 మంది పనిచేస్తున్నారని తెలిపారు.

**"విద్యార్థులకు ముఖ్య సూచనలు "**

విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ప్రతిరోజు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు



జరుగుతాయని విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు కనీసం అరగంట ముందు అలాగే హాల్ టికెట్ తో పాటు తప్పనిసరిగా ఉండాలని చేరుకోవాలని సూచించారు, పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లో ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు.

**' ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి '**

విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా చదువుకున్న ప్రశ్నకు జవాబులను వాటికి తగ్గట్టుగా రాయాలని విద్యార్థులకు భరోసానిచ్చారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేలా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్యతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా సర్పంచులు గా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మీరంతా మీ సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజుల పాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్, అధికారులు నివృతి చేస్తారన్నారు. 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని పథకాల అమలులో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ID కార్డులను, 99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది.

అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లోని 10 ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, మండలాల అధికారులు, సర్పంచులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులకు, సిబ్బంది అగ్నిమాపక భద్రతపై అవగాహన

- ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులు, సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించేందుకు ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలకు కారణమయ్యే సాధారణ అంశాలు, వాటిని నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా వినియోగించాలి అనే విషయాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. దీంతో విద్యార్థులు భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన భద్రతా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ. శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రేహానా పాల్గొన్నారు.





## చీరాలలో మద్యం మత్తులో వాహనం నడిపి మహిళ, 7 గేదెల మృతి... నిందితుడు అరెస్ట్

**చీరాల మార్చి 12(ప్రజాక్షేత్రం):**

దిగమర్రు జాతీయ రహదారిపై విజయనగర్ కాలనీ సమీపంలో అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక మహిళతో పాటు ఏడు గేదెల మృతికి కారణమైన గజగంటి కోటేశ్వరరావును చీరాల టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ గురువారం రాత్రి అరెస్టు చేశారు. మద్యం మత్తులో కోటేశ్వరరావు వాహనం నడుపుతూ రోడ్డు దాటుతున్న మహిళను మరియు గేదెలను ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ అశోక్ కుమార్ వివరించారు.



## మెరుగైన వైద్య సేవలను అందించాలి



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- శంషాబాద్ లో ప్రైవేట్ లిమ్స్ హాస్పటల్ ప్రారంభం

**రాజేంద్రనగర్, మార్చి 12(ప్రజాక్షేత్రం):**

సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పరిధిలోని ఓ ప్రైవేట్ లిమ్స్ హాస్పటల్ ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, లిమ్స్ హాస్పటల్ డాక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు అన్ని విధాల వైద్య సౌకర్యాలను ఏర్పాటుతో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య ఉచిత సేవలను అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి పథకాలను తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్రంలోని ప్రజలకు అన్ని విధాల వైద్య సేవలను మరింత అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. వైద్య పరంగా రాష్ట్ర ప్రభుత్వం సేవలందించడానికి ముందుంటుందని ఆయన తెలిపారు. లిమ్స్ న్యూరో ,కార్డియో సిటీ స్కాన్, మరిన్ని సౌకర్యాలు ఉన్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పటల్ నిర్వాహకులు, జబర్దస్త్ , సినీ నటుడు రచ్చ రవి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం, ఆయన జగదేవ్‌పూర్ మండలం తిగుల్ నర్సాపూర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండపోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వంతో పాటు, తనకు అండగా నిలిచిన జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరేలా, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేయు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,



జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శ్రీనివాస్ ,తీగుల్ నర్సాపూర్ మాజీ సర్పంచ్ రజిత రమేష్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సంఘ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పర ప్రసాద్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094